ప్రజాశక్తి

ఆదివారం 5 మే 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న మేయర్ గంగాడ సుజాత

వైసిపిలో అలజడి

- ఒంగోలులో ఒక్కొక్కరిగా చేజారుతున్న అధికార పార్టీ కార్పొరేటర్లు
- ఇప్పటికే దామచర్ల సమక్షంలో ఐదుగురు టిడిపిలో చేరిక
- పార్టీ మారే వారు పదవులకు రాజీనామా చేయాలని సూచించిన మేయర్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అలజడి నెలకొంది. కొంతమంది ద్వితీయ శ్రేణి నాయకులు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. తాజాగా కార్పొరేటర్లు కూడా అదే బాట పడుతున్నారు. ఇప్పటికే అధికార వైసిపికి చెందిన ఐదు మంది కార్పొరేటర్లు మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఒంగోలు నియోజకవర్గ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇంకా పలువురు తెలుగుదేశం పార్టీలోకి వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో అధికార పార్టీ నేతలు అప్రమత్తమయ్యారు. పార్టీ మారాలనే ఆలోచన చేస్తున్న వారు ఎవరనే విషయంపై ఆరాతీయడం ప్రారంభించారు. మేయర్, డిప్యూటీ మేయర్లు పలువురితో ఫోన్‌లలో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇప్పటి వరకు టిడిపి పార్టీలో చేరిన కార్పొరేటర్లు అస్సలు ఎందుకు అటుగా వెళ్లారనే విషయంమీద కూడా ఆరా తీస్తున్నారు. ప్రధానంగా వైసిపిలో వివిధ డివిజన్‌లలో ఉన్న వర్గాలు, కుంపట్లు, డివిజన్ అధ్యక్షులతో సమన్వయలోపమే ఇందుకు కారణంగా అంచనాలు వేస్తున్నారు. వివిధ డివిజన్‌లలో కీలకమైన నాయకులు పార్టీని వీడి వెళ్లిపోవడం, ఇప్పుడు కార్పొరేటర్లు చేజారిపోతుండటంపై స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా దృష్టి సారించినట్లు సమాచారం. జరుగుతున్న పరిణామాలపై ఆయన మేయర్ గంగాడ సుజాతతో చర్చించారని విశ్వసనీయ వర్గాల సమాచారం.

ఈ నేపథ్యంలో మేయర్ ▶ 2లో

టిడిపి అధికారంలోకి వస్తే..

ఇసుక ఉచితం

మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

చంద్రబాబు సభకు హాజరైన జనం

- శవరాజకీయాలతో జగన్ వృద్ధులను బలి తీసుకుంటున్నారు..
- దర్శి ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-దర్శి

జగన్ ట్రాక్టర్ ఇసుకను రూ.1000 నుంచి రూ.5000 పెంచారని, కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక మాఫియాను తుంగలో తొక్కేస్తానని, ఉచిత ఇసుకను అందిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. దర్శిలో నిర్వహించిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. నాడు క్వార్టర్ రూ.60 ఉంటే నేడు రూ.200కు పెరిగిందని, అంటే రూ.140 ఎవరి జేబులోకి వెళుతున్నాయని, జలగ జగనన్నకి పోతున్నాయని అన్నారు. పట్టాదారు పాసు పుస్తకం చూస్తే దీని మీద జగనన్న భూ హక్కు చట్టం ఉందని, భూమి జనాలది బొమ్మ జగన్‌దా? అని ప్రశ్నించారు. అది మీ భూమి మీ హక్కు. అంతేగాని మన భూమి మీద సైకో పెత్తనం ఏంటి? అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తెచ్చారని, జగన్ యముడని, మీ భూమి లెక్కలన్నీ రాసేసుకున్నాడని, మీ భూమి మీది కాదు. మీ భూమి సైకో గుప్పెట్లో ఉందని అన్నారు. ఆయన ఒక ప్రైవేటు కంపెనీ పెట్టుకున్నాడని, అందులో రికార్డుల్ని భద్రపరుచుకున్నారని, ఆ రికార్డుల్ని మార్చేస్తే మీ భూమి గోవిందా అని చెప్పారు. ఒకప్పుడు మీ భూమిని అమ్ముకోవాలంటే స్వేచ్ఛగా అమ్ముకునేవారని, కానీ ఇప్పుడు ఆ హక్కు లేదన్నారు. టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ పర్మిషన్ ఇస్తేనే మీ భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఇవ్వకపోతే రిజిస్ట్రేషన్ లేదని, ప్రైవేట్ ఆర్మీ రాబోతుందని హెచ్చరించారు. ఈ చట్టం అక్టోబర్ 2023 నుంచి అమల్లోకి వచ్చేసిందన్నారు. అందరి మెడలకు ఉరితాళ్లు వేసి జలగ సైకో బటన్ ఇంటి దగ్గర పెట్టుకున్నాడన్నారు. ఆయన ఎప్పుడు నొక్కితే అప్పుడు ప్రజల ప్రాణం ఆగిపోతుందన్నారు.

ముసలి వాళ్లను చంపి ఓట్లు దండుకునే కుట్ర

సూపర్ సిక్స్ తో పాటు బ్రహ్మాండమైన మేనిఫెస్టోని తెచ్చామని, కేంద్రంలో మోదీ గ్యారెంటీతో పాటు కూటమి మేనిఫెస్టో వచ్చిందని, మన మేనిఫెస్టో ▶ 2లో

ఓటమి తెలిస్తేనే..బాధ్యతగా ఉంటారు..

మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్

పవన్ సభకు హాజరైన జనం

- ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగితే సొంత రక్తాన్నైనా ఎదిరిస్తా..
- జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్

ప్రజాశక్తి-రేపల్లె

రాజకీయ నాయకులకు ఓటమి తెలియాలని, అప్పుడే బాధ్యతగా ఉంటారని, పదవులు ఈ రోజు వస్తాయి, రేపు పోతాయని, కానీ ప్రజలను కష్టాల్లో ఆదుకుంటేనే వారి గుండెల్లో ఉంటామని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన బాపట్ల జిల్లా, రేపల్లెలో జరిగిన వారాహి విజయభేరి బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాడని ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో జనం ఆస్తులు దోచుకునేందుకు జగన్ సిద్ధమయ్యాడని ధ్వజమెత్తారు. భూములను దోచుకునేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకువచ్చి ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా చేశారని విమర్శించారు. ఐదు సంవత్సరాల పాలనలో దోచుకోవటం దాచుకోవడం తప్ప అభివద్ధి లేదన్నారు. ప్రజల స్థిరాస్తులను తాకట్టు పెట్టేందుకు రంగం సిద్ధం చేశాడని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే జనం ఆస్తులను తాకట్టు పెట్టేసినా ఆశ్చర్యం లేదన్నారు. ప్రజల ఆస్తి హక్కును హరించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ప్రజలందరూ ఓటు ద్వారా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆస్తులకు రక్షణ ఉండాలంటే కచ్చితంగా వైసిపిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మద్య నిషేధం చేసిన తర్వాతే ఓటు అడుగుతానని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో మద్యాన్ని వ్యాపారంగా మలుచుకొని కోట్ల రూపాయల ఆస్తులు కూడగట్టారని ధ్వజమెత్తారు.

మద్యనిషేధం, కరెంటు ఛార్జీలు, ఇసుక, పెట్రోలు, డీజిల్ ధరలపై ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారన్నారు. పాతిక లక్షల ఇళ్లు నిర్మిస్తామన్న హామీ నెరవేరలేదన్నారు. అంగన్వాడీ, ఆశా, హోంగార్డులను మోసగించారని విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు సాగునీరు లేదని, ప్రజలకు తాగునీరు లేదని మండిపడ్డారు. ఐదు సంవత్సరాలుగా పంట కాలవల్లో పూడికతీత తీసిన దాఖలాలు లేవని చెప్పారు. సాగునీరు సక్రమంగా అందక వరి పంట దిగుబడి తగ్గిందన్నారు. వైసిపి నాయకులకు పేకాట క్లబ్బులు నడపటం, దందాలు చేయటం, బూతులు మాట్లాడటం తప్ప అభివృద్ధి తెలియదని ▶ 2లో

పోస్టర్ బ్యాలెట్ ఓటర్లకు

నిర్ధిష్ట తేదీలు ఖరారు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

పొరుగు జిల్లాలలో ఓటు హక్కు కలిగి ఉండి ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం నిర్ధిష్ట తేదీలను ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎఎస్ దినేష్‌కుమార్ శనివారం తెలిపారు. నెల్లూరు జిల్లాలో ఓటు కలిగిన ఉద్యోగులు ఈనెల ఆరో తేదిన ఓటు హక్కు వినియోగించుకోవాలని, బాపట్ల జిల్లాలో ఓటు కలిగిన ఉద్యోగులు ఈ నెల ఏడో తేదీన ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఇతర జిల్లాలలో ఓటు హక్కు కలిగిన వారు ఈ నెల ఆరో తేది నుంచి ఎనిమిదో తేది వరకు ఎప్పుడైనా వినియోగించుకోవచ్చని తెలిపారు. ఇలాంటి ఉద్యోగుల కోసం ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న జేడీ శీలం

ఇండియా వేదిక అభ్యర్థులను బలపరచండి

8లో ▲

ఇసుక ఉచితం..

(మొదటిపేజీ తరువాయి)

గలగల, జగన్ మేనిఫెస్టో వెలవెల అని పేర్కొన్నారు. వాలంటీర్లను ప్రజలకు సేవ చేయడానికి పెట్టుకోవాలి గానీ రాజకీయ ఏజెంట్లుగా పెట్టుకోకూడదని చెప్పారు. మనం కట్టే పన్నులతోనే వాళ్లకు రూ.5 వేలు జీతాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల డ్యూటీలో పెట్టవద్దని చెబితే పేదవాళ్లపై కక్షకట్టి ఏప్రిల్ నెలలో 33 మంది ప్రభుత్వ హత్యలు చేసిన వ్యక్తి జలగ సైకో అని అన్నారు. ఇప్పుడు నేరుగా ఇంటి వద్దనే ఇవ్వకుండా బ్యాంక్‌లో వేశారు. బ్యాంకుల చుట్టూ తిరగలేక ఇప్పటికే ఏడుగురు చనిపోయారని చెప్పారు. జగన్ పేద వాళ్ల రక్తం తాగే వ్యక్తి అని, పేదలను చంపి తద్వారా ఓట్లు రావాలనేది జగన్ నాటకమని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలన్నీ తీర్చేస్తాం

సూపర్ సిక్స్‌లో ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 ఇస్తాం. ఐదేళ్లకు రూ.90 వేలు ఇస్తామని, ఇంట్లో ఎంత మంది ఉన్నా ఇస్తామని తెలిపారు. తల్లికి వందనం కింద బిడ్డకు రూ.15,000 చొప్పున ఎంత మంది ఉన్నా ఇస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. చంద్రన్నే మీ డ్రైవర్ అని, సురక్షితంగా మిమ్మల్ని గమ్యస్థానాలకు చేరుస్తానని చెప్పారు. ఉద్యోగస్తులకు పీఆర్సీ, ఇంటీరియమ్ రిలీఫ్, మొదటి తారీఖు జీతాలు ఇస్తామన్నారు. రిటైర్ ఉద్యోగస్తుల పెన్షన్ మొదటి తారీఖు ఇచ్చే బాధ్యత తమదన్నారు. మళ్లీ మేం వచ్చిన వెంటనే రావాల్సిన బకాయిలు ఇస్తామన్నారు.

దర్శిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

దర్శిలో ఇంటర్ నేషనల్ డ్రైవింగ్ స్కూళ్లను మళ్లీ తీసుకువస్తానన్నారు. దొనకొండలో పరిశ్రమలు పెడతానని చెప్పారు. జాబు రావాలంటే బాబు రావాలని, గంజాయి ఉండాలంటే జగన్ ఉండాలని, గంజాయి వద్దు జాబు ముద్దు అని పేర్కొన్నారు. గోదావరి నీళ్లను నాగార్జున సాగర్‌లో కలిపి నీటిఎద్దడి లేకుండా చేయాలన్నారు. ఒక ప్రాజెక్టును తెచ్చి దర్శిలో మూడు పంటలు వేసుకునే ప్రణాళిక రచిస్తే జగన్ నాశనం చేశాన్నారు. దర్శికి నీటి సమస్య లేకుండా చేస్తానని, ప్రతి ఒక్క ఇంటికీ సురక్షిత మంచి నీరు అందిస్తానని చెప్పారు. తాళ్లూరులో మొగిలిగుండాల రిజర్వాయర్ శంకుస్థాపన చేస్తే ఒక్క అడుగు ముందుకు వేయలేదని, మళ్లీ తాను వచ్చాక పూర్తి చేస్తానని చెప్పారు. నడికుడి-కాళహస్తి రైల్వే వస్తే ఈ ప్రాంతంలో హైదరాబాద్, తిరుపతి పోవాలంటే దర్శి నుంచి నేరుగా వెళ్ళొచ్చని, దీనిని పూర్తి చేస్తానని చెప్పారు. పెద్ద ఉయ్యాలవాడలో రాకపోకల కోసం మూసినదిపై వంతెన, బొట్లపాలెం దొర్లపు వాగుపై ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలన్నారు. రాగమక్కపల్లి వద్ద ఎంఎస్ఎంఈ ప్రాజెక్టు రూ.7 కోట్లతో ప్రారంభించిన పనులు ఆగిపోయాయన్నారు. చందోలు వద్ద రూ.6 కోట్ల ఓవర్ బ్రిడ్జికి జగన్ అప్రోచ్ కూడా వేయలేదు. వేయిస్తాం. గుండ్లకమ్మ ఎగువ నీటిని మల్లాపురం దగ్గర లిఫ్ట్ చేసుకొని ముండ్లమూరు, తాళ్లూరుకు నీళ్లందించే అవకాశం ఉందన్నారు. దర్శికి మహర్దశ వస్తుందన్నారు. జేఎస్పీ నాయకులు గరికపాటి వెంకట్, నారపుశెట్టి పాపారావు, పమిడి రమేష్, గోరంట్ల రవికుమార్ బ్రహ్మాండంగా పని చేస్తున్నారని, భవిష్యత్‌లో వీళ్లందరికీ న్యాయం చేసే బాధ్యత తనదని చెప్పారు. కూటమి మేనిఫెస్టో ప్రజల్లోకి వెళితే జగన్‌కి పుట్టగతులుండవన్నారు.

కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ దర్శిలోని సమస్యలన్నీ తెలుసుకున్నానని, అవి పరిష్కరించేందుకు చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లానని వివరించారు. ఈ సందర్భంగా మాగుంట శ్రీనివాసులరెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు నారపుశెట్టి పాపారావు, డివి శివరాం, గొట్టిపాటి లక్ష్మీ భర్త కడియాల లలితసాగర్, జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు.

ఓటమి తెలిస్తేనే.. బాధ్యతగా ఉంటారు..

(మొదటిపేజీ తరువాయి)

మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించి, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే నా సొంత రక్తాన్నైనా ఎదిరిస్తానని చెప్పారు. రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు అదృశ్యం అయ్యారని, 3 వేల మంది కౌలు రైతులు చనిపోయారని, వారి గురించి పట్టించుకున్న వారే లేరని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఒక స్థాయి వరకు ప్రజలు మౌనంగా ఉంటారని, తర్వాత పిల్లల నుండి పెద్దలు, మహిళలు సైతం తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. భవన కార్మికుల సంక్షేమ నిధి రూ.450 కోట్లను జగన్ ప్రభుత్వం దోచుకుందని, మేం రాగానే తిరిగి ఆ నిధిని అందుబాటులోకి తెస్తామని, ఆ నిధికి నేను కోటి రూపాయలు విరాళంగా అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో రేపల్లె శాసనసభ్యులు అనగానీ సత్యప్రసాద్, జనసేన పార్టీ పట్టణ కార్యదర్శి రాసంశెట్టి మహేష్ పాల్గొన్నారు.

ఆదరిస్తే అండగా నిలబడతా: కరణం వెంకటేష్

ప్రజాశక్తి-చీరాల: ఆదరించి గెలిపిస్తే అండగా నిలబడతా అని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. శనివారం పట్టణంలోని 13,14వ వార్డుల్లో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రచారాలలో మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక పథకాలు రూపొందించి పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. కాబట్టి జరగనున్న ఎన్నికల్లో అందరూ వైసిపి గెలుపునకు కృషి చేయాలని కోరారు. పలువురు వెంకటేష్ సమక్షంలో వైసిపిలో చేరగా వారికి కండువా కప్పి ఆయన ఆహ్వానించారు.

సర్టిఫికెట్స్ పోయినవి

ప్రకాశం జిల్లా ఒంగోలుటౌన్ రాజీవ్ నగర్ చెందిన నాపేరు నవ్య రావిపాటి తండ్రి కోటేశ్వరరావు, ఒంగోలు కోర్టు సెంటర్‌లో నా ఎంబీబీఎస్ 4 సంవత్సరాల మార్క్ లిస్టులు, ఇంటర్న్ షిప్ పూర్తి సర్టిఫికెట్లు, మరియు డిగ్రీ ఆఫ్ కంప్లీషన్ సర్టిఫికేట్ పోయినవి. దొరికిన వారు ఈక్రింది చిరునామాకు గాని ఫోన్ నెంబర్ గాని తెలియపరచ వలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు
నవ్య రావిపాటి తండ్రి కోటేశ్వరరావు
రాజీవ్ నగర్, లాయర్ పేటఎక్స్టెన్షన్
ఒంగోలు
సెల్ : 9490952692

CHANGE OF SURNAME

I, HARI NARAYANA SRINIVASA CHAKRAVARTHY **NUTHALAPATI**, S/o.**TIRUMALA RAO**, R/o. D.no: 8-406, MANGAMOOR ROAD, ANJANEYA SWAMY TEMPLE, Ongole, Prakasam District, PIN- 523002, Andhra Pradesh. Have Changed my Surname to HARI NARAYANA SRINIVASA CHAKRAVARTHY **NUTHALAPATY.** Hereafter my name is known as HARI NARAYANA SRINIVASA CHAKRAVARTHY **NUTHALAPATY**

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి, మార్కాపురం
ఐ.ఎ.655/2019
ఇన్
ఓ.ఎస్.5/2019

వెంకటేష్ ఎంటర్‌ప్రైజెస్ న్యూ:11
పాత నెం: 6. షఫీ మహమ్మద్ రోడ్డు, మద్రాసు
రిప్రజెంటెడ్ బై జిపిఏ ఏజెంట్ చిరువెళ్ల వెంకయ్య ..... పిటీషనర్

వర్సెస్

కంది కొండారెడ్డి మరియు ఇతరులు..రెస్పాండెంట్స్ లు,
1) గొంగటి మల్లేశ్వరి, భర్త: లేట్ వెంకటసుబ్బారెడ్డి నివాసం: జె.బి.క్రిష్ణాపురం గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.
2) గొంగటి వెంకట సుబ్బమ్మ, భర్త: రంగారెడ్డి, నివాసం: కందులాపురం గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పైన తెలిపిన ఐ.ఎ. 655/2019 ఇన్ ఓ.ఎస్. 5/2019 నందు 9వ మరియు 11వ రెస్పాండెంట్లు అయినటువంటి గొంగటి మల్లేశ్వరి మరియు గొంగటి వెంకట సుబ్బమ్మ పై కోర్టు నందు పిటీషన్ దాఖలు చేసి పలుమార్లు బత్తా కట్టి యున్నారు. అయిననూ 9వ మరియు 11వ ప్రతివాదులు కోర్టుకు హాజరుపడి యుండలేదు. దరిమిలా పైకేసును 07-05-2024వ తేదీన వాయిదా వేసి యున్నారు. కావున ఆ తేదీన ఉదయం 10:30 గంటలకు శ్రీయుత కోర్టు వారి ఎదుట నీవుగానీ నీ తరపు అడ్వకేట్ గారి ద్వారా కానీ హాజరై ఏవైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //
వాయిదా: 07-05-2024
మధిరె మల్లికార్జునరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి, మార్కాపురం
ఐ.ఎ.657/2019
ఇన్
ఓ.ఎస్. 5/2019

వెంకటేష్ ఎంటర్‌ప్రైజెస్ న్యూ:11
పాత నెం: 6. షఫీ మహమ్మద్ రోడ్డు, మద్రాసు-6
రిప్రజెంటెడ్ బై జిపిఏ ఏజెంట్ చిరువెళ్ల వెంకయ్య ..... పిటీషనర్

వర్సెస్

కంది కొండారెడ్డి మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్ లు,
1) గొంగటి మల్లేశ్వరి, భర్త: లేట్ వెంకటసుబ్బారెడ్డి నివాసం: జె.బి.క్రిష్ణాపురం గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.
2) గొంగటి వెంకట సుబ్బమ్మ, భర్త: రంగారెడ్డి, నివాసం: కందులాపురం గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పైన తెలిపిన ఐ.ఎ. 657/2019 ఇన్ ఓ.ఎస్. 5/2019 నందు 9వ మరియు 11వ రెస్పాండెంట్లు అయినటువంటి గొంగటి మల్లేశ్వరి మరియు గొంగటి వెంకట సుబ్బమ్మ పై కోర్టు నందు పిటీషన్ దాఖలు చేసి పలుమార్లు బత్తా కట్టి యున్నారు. అయిననూ 9వ మరియు 11వ ప్రతివాదులు కోర్టుకు హాజరుపడి యుండలేదు. దరిమిలా పైకేసును07-05-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఆ తేదీన ఉదయం 10:30 గంటలకు శ్రీయుత కోర్టు వారి ఎదుట నీవుగానీ నీ తరపు అడ్వకేట్ గారి ద్వారా కానీ హాజరై ఏవైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలసినది. లేనియెడల మీపరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //
వాయిదా: 07-05-2024
మధిరె మల్లికార్జునరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

వైసిపిలో అలజడి

(మొదటిపేజీ తరువాయి)

గంగాడ సుజాత శనివారం ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటుచేశారు. డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, పలువురు వైసిపి కార్పొరేటర్లతో కలిసి ఆమె విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ మారే వారు తమ కార్పొరేటర్ పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని సూచించారు.

ఒక పార్టీ జెండా మీద గెలిచి మరో పార్టీలోకి వెళ్లడం సమంజసం కాదన్నారు. ఈ విధానం ఆయా డివిజన్‌లలో ప్రజలను కూడా అవమానించడమే అవుతోందని చెప్పారు. ఒక పార్టీలో గెలిచినప్పుడు ఆ పార్టీ జెండాకు, నైతిక విలువలకు కట్టుబడి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ వీడి వెళ్లిన వారు ఎందుకు వెళ్లారనే విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని చెప్పారు. టిడిపిలోకి వెళ్లిన వారికి అక్కడ తగిన గుర్తింపు లేదని ఆమె వ్యాఖ్యానించారు.

టెండరు ప్రకటన
సజ్జాపురం గ్రామపంచాయతీ కార్యాలయం,
సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా

ఆర్.సి.1/2024 తేదీ:04-05-2024

బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం, సజ్జాపురం గ్రామపంచాయతీకి 2024-25 సంవత్సరమునకు అవసరమైన ఈ దిగువ తెలిపిన ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుటకు సీలు వేసిన టెండరు తేదీ 10-05-2024 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ దిగువ సంతకం దారుని వద్ద కాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సజ్జాపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్వీకరించబడును. సదరు సీలు వేసిన టెండరు ను అదే రోజు అదే ప్రదేశంలో మధ్యాహ్నం 1-00 గంటలకు హాజరైన టెండర్ దారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్ ధరావత్తు చెల్లించని మరియు సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు.ఏ కారణం చూపకుండానే టెండర్లను వాయిదా వేయుటకు లేదా రద్దు పరచుటకు పంచాయతీ కార్యదర్శి కి పూర్తి అధికారం కలదు. మిగిలిన వివరములను ఆఫీసు పనివేళలో తెలుసుకొనవచ్చును.

వరుస సంఖ్య	టెండర్ వివరము	కాల పరిమితి	ధరావత్తు
1.	గ్రామపంచాయతీకి అవసరమైన ప్రజా ఆరోగ్య సామాన్లు సరఫరా చేయుట	2024-2025	రు.2000.00

1.పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును. డబ్బు చెల్లింపులో జరుపు జాప్యమునకు పంచాయతీ ఎటువంటి వడ్డీ చెల్లించదు. ఎట్టి డిమాండు చేయరాదు.
2. ఎట్టి కారణములు చూపకయే టెండర్ వాయిదా వేయుటకు గాని లేదా రద్దు పరచుటకు గాని పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారం కలదు.
3. మీ యొక్క టెండర్ షెడ్యూల్‌తో పాటు GSTIN తప్పనిసరిగా దాఖలు చేయవలెను. లేనియెడల మీ టెండర్ పరిశీలించబడదు.
4. అసంపూర్తిగా ఉన్న టెండర్ షెడ్యూలు తిరస్కరించబడును
5. టెండర్లు కు సంబంధించిన ఏ విషయంలో అయినా ఏ న్యాయస్థానంలో ఫిర్యాదు చేయరాదు

ఇట్లు
కె.పున్నారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ,సజ్జాపురం

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి, మార్కాపురం
ఐ.ఎ. 658/2019
ఇన్
ఓ.ఎస్. 5/2019

వెంకటేష్ ఎంటర్‌ప్రైజెస్ న్యూ:11
పాత నెం: 6. షఫీ మహమ్మద్ రోడ్డు,
మద్రాసు, తమిళనాడు,
రిప్రజెంటెడ్ బై జిపిఏ ఏజెంట్ చిరువెళ్ల వెంకయ్య ..... పిటీషనర్

వర్సెస్

కంది కొండారెడ్డి మరియు ఇతరులు....రెస్పాండెంట్స్ లు,
1) గొంగటి మల్లేశ్వరి, భర్త: లేట్ వెంకటసుబ్బారెడ్డి నివాసం: జె.బి.క్రిష్ణాపురం గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.
2) గొంగటి వెంకట సుబ్బమ్మ, భర్త: రంగారెడ్డి, నివాసం: కందులాపురం గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పైన తెలిపిన ఐ.ఎ. 658/2019 ఇన్ ఓ.ఎస్. 5/2019 నందు 9వ మరియు 11వ రెస్పాండెంట్లు అయినటువంటి గొంగటి మల్లేశ్వరి మరియు గొంగటి వెంకట సుబ్బమ్మ పై కోర్టు నందు పిటీషన్ దాఖలు చేసి పలుమార్లు బత్తా కట్టి యున్నారు. అయిననూ 9వ మరియు 11వ ప్రతివాదులు కోర్టుకు హాజరుపడి యుండలేదు. దరిమిలా పై కేసును 07-05-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఆ తేదీన ఉదయం 10:30 గంటలకు శ్రీయుత కోర్టు వారి ఎదుట నీవుగానీ నీ తరపు అడ్వకేట్ గారి ద్వారా కానీ హాజరై ఏవైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //
వాయిదా: 07-05-2024
మధిరె మల్లికార్జునరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి, మార్కాపురం
ఐ.ఎ 659/2019
ఇన్
ఓ.ఎస్. 5/2019

వెంకటేష్ ఎంటర్‌ప్రైజెస్ న్యూ:11
పాత నెం: 6. షఫీ మహమ్మద్ రోడ్డు,
మద్రాసు, తమిళనాడు,
రిప్రజెంటెడ్ బై జిపిఏ ఏజెంట్ చిరువెళ్ల వెంకయ్య ..... పిటీషనర్

వర్సెస్

కంది కొండారెడ్డి మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్ లు,
1) గొంగటి మల్లేశ్వరి, భర్త: లేట్ వెంకటసుబ్బారెడ్డి నివాసం: జె.బి.క్రిష్ణాపురం గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.
2) గొంగటి వెంకట సుబ్బమ్మ, భర్త: రంగారెడ్డి, నివాసం: కందులాపురం గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పైన తెలిపిన ఐ.ఎ. 659/2019 ఇన్ ఓ.ఎస్. 5/2019 నందు 9వ మరియు 11వ రెస్పాండెంట్లు అయినటువంటి గొంగటి మల్లేశ్వరి మరియు గొంగటి వెంకట సుబ్బమ్మ పై కోర్టు నందు పిటీషన్ దాఖలు చేసి పలుమార్లు బత్తా కట్టి యున్నారు. అయిననూ 9వ మరియు 11వ ప్రతివాదులు కోర్టుకు హాజరుపడి యుండలేదు. దరిమిలా పై కేసును07-05-2024వ తేదీన వాయిదా వేసి యున్నారు. కావున ఆ తేదీన ఉదయం 10:30 గంటలకు శ్రీయుత కోర్టు వారి ఎదుట నీవుగానీ నీ తరపు అడ్వకేట్ గారి ద్వారా కానీ హాజరై ఏవైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //
వాయిదా: 07-05-2024
మధిరె మల్లికార్జునరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

పొరుగు రాష్ట్రాల మద్యాన్ని అరికట్టాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

పొరుగు రాష్ట్రాల మద్యాన్ని అరికట్టాలని నెల్లూరు జోనల్ డిప్యూటీ కమిషనర్ కె.హేమంత్ నాగరాజు తెలిపారు. శింగరాయకొండ ఎస్ఇబి స్టేషన్‌ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. పొరుగు రాష్ట్రాలుకి చెందిన మద్యం అక్రమ రవాణా, నిల్వలను అరికట్టాలన్నారు. గోడౌన్లలో మద్యం నిల్వలు సమాచారాన్ని సేకరించి దాడులు నిర్వహించాలన్నారు. మద్యం అక్రమంగా నిల్వచేసిన మరియు రవాణా చేసిన వారి కఠినమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలన్నారు. ఆదేశించారు. సిబ్బందికి విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇబి సిఐ ఆర్. నరహరిరావు, ఎస్ఐ సిహెచ్.దయాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్

నాటు సారా స్వాధీనం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని తమ్మడపల్లి గ్రామ పరిసరాల్లోని అటవీ ప్రాంతంలో నాటు సారా తయారీ కేంద్రాలపై ఎస్ఇబి అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. సారా తయారీకి ఉపయోగించే 1600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఎస్ఐబి సిఐ నాగేశ్వరరావు కథనం ప్రకారం...ఎస్ఇబి సిఐ ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. అధికారుల రాకను పసిగట్టిన ఇద్దరు వ్యక్తులు పరారీ అయ్యారు. దాసరి గంగి అచ్చన్న అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 20 లీటర్ల నాటుసారా, 50 కేజీల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఇబి సిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎవరైనా నాటు సారా తయారీ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా నాటు సారా తయారీ చేస్తుంటే తమకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. నాటు సారా తయారీ చేసినా, విక్రయించినా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఇబి ఎస్ఐ మోహన్, కానిస్టేబుళ్లువెంకటేశ్వర్లు, రమేష్‌బాబు పాల్గొన్నారు.

గ్రావెల్ లారీలు పట్టివేత

ప్రజాశక్తి-మద్దిపాడు

అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న టిప్పర్లను మైనింగ్ అధికారులు శనివారం పట్టుకున్నారు. అందిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బూరెపల్లి కొండ వద్ద నుంచి గ్రావెల్ తరలిస్తున్నారు. గ్రోత్ సెంటర్ ఒక టిప్పర్, నాగులుప్పలపాడు రోడ్డులోని బూరేపల్లి గ్రామం వద్ద మరో టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అంతనం టిప్పర్లను పోలీసు స్టేషన్‌ను తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రూ.1.10 లక్షల నగదు స్వాధీనం

కొమరోలు : కొమరోలు మండల పరిధిలోని అల్లీనగరం చెక్ పోస్ట్ వద్ద రూ.1.10 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మధుసూదన్‌రావు తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అల్లీనగరం చెక్‌పోస్ట్ వద్ద పోలీసు సిబ్బంది వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ వాహనంలో రూ.1.10 లక్షల నగదును గుర్తించారు. అతనం వద్ద నగదుకు సంబంధించిన ఆధారం లేకపోవటంతో స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నగదును ఎన్నికల కమిషన్‌కు అప్పగించనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgment dated 1st May, 2024, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **BALINENI SRINIVASA REDDY**
Lawyerpeta, Ongole

Name of the Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESSPARTY**
(Independent candidates should write "Independent" here)

Name of the Election : **General Election-2024, Andhra Pradesh Legislative Assembly**

Name of the Constituency : **108, Ongole**

I, BALINENI SRINIVASA REDDY, (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	Case.No.& dated	Status of Case(S)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	Nil	FIR No.96/2024 1 Town Police Station, Ongole.	Charge Sheet not filed	143, 147,353,427,506,188 R/W, 149 IPC 3 PDPPA, 1996 The Alleged offence took place on 10.04.2024 at Government General Hospital, Ongole at allegation is that the accused formed into unlawful assembly abstracted the public servent in discharge of official duty intimated them by disobeying the order promulgamated by public servant and caused mischief to the public property.
2.	II Addl Judicial Magistrat e Ist Class	Crime No.37/2019, II Town Police Station, Ongole.	Charge Sheet is filed before II Addl. Judicial Magistrate 1st Class has not been taken.	143, 147, 148, 188, 341 & 332 of IPC R/W 149 of IPC Alleged offences are member in unlawful assembly committed Rioting armed with weapons in disobedience of order of public servant, wrongfully restrained the persons and voluntarily causing hurt.

(B) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of the Court & date(s) of order (s)	Description of offences (s) & punishment imposed	Maximum Punishment imposed
1.	STC No.2832/2018 Spl. JFCM, for Railways, Nellore.	The Allegation is that on 11-04-2018 YSRC PARTY leaders conducted Rail Roko at Ongole Railway Station. 145(b), 146, 147 & 174(a) of Railways Act	Sentenced to pay fine of Rs.4.500/- for the offence U/Sec. 145(b), 146, 147 & 174(a) Railways Act. The fine amount of Rs.4,500/- was paid on 07-01-2019 ie., on the date of order of the above Court

Sd./- **BALINENI SRINIVASA REDDY**
MLA CONTESTING CANDIDATE, ONGOLE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY-2024 (GENERAL)

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) no. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs, union of India & Anr.)

Name and Address of Candidate : **NARAYANA DADDALA**
S/o PEDA MALAKONDAIAH
DADDALA, 2-36, MAIN ROAD,
PERUGU PALLI, MOGALLUR,
VELIGANDLA, PRAKASAM
ANDHRA PRADESH - 523223.

Name of the Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESSPARTY**

Name of the Election : **ANDHRA PRADESH STATE LEGISL ATIVE ASSEMBLY-2024 (GENERAL)**

Name of the Constituency :**113-KANIGIRI ASSEMBLY CONSTITUENCY**

I, NARAYANA DADDALA, a candidate for the above mentioned election declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	Case.No.& dated	Status of Case(S)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	JFCM COURT. KANIGIRI	Cr.NO.51/2022 OF KANIGIRI POLICE STATION Dt:06.08.2022	INVESTIGATION PENDING	341,447,427,506 r/w 34 IPC ALLEGED OFFENCES ARE WRONGFUL RESTRAINMENT AND ASSAULT
2.	JFCM COURT. KANIGIRI	CC.No 219/2022 Dt: 16.05.2022	EXAMINATION OF THE ACCUSED	420,506 IPC ALLEGED OFFENCES ARE THREATENING AND CHEATING
3.	JFCM COURT. KANIGIRI	CC.No 218/2022 Dt: 13.05.2022	EXAMINATION OF THE ACCUSED	341,447,427,506 r/w 34 IPC ALLEGED OFFENCES ARE OBSTRUCTING AND CRIMINAL TRESSPASSING

(2) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of the Court & date(s) of order (s)	Description of offences (s) & punishment imposed	Maximum Punishment imposed
NIL AND HENCE NOT APPLICABLE			

Sd./- **NARAYANA DADDALA**
MLA CONTESTING CANDIDATE, KANIGIRI,
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY-2024 (GENERAL)

సార్వత్రిక సమరం

అభివృద్ధిని చిదిమేసిన వైసిపికి బుద్ధిచెప్పండి

ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని 6వ వార్డులో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ ఇంటింటికీ వెళ్లి టిడిపి పథకాలు, విధానాలు వివరించారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో తనను ఎంఎల్ఎగా, ఎంపీగా తేనేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. దళిత ఓట్లతో గద్దెనెక్కిన జగన్ ఐదేళ్ల దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, చేయడమే కాకుండా దళిత యువకులను శిరోముండనాలు చేయించా రని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విదేశీ విద్య విధానం రద్దు చేసి విద్యార్థుల బంగారు భవిష్యత్తును నాశనం చేశాడని అన్నారు. 27 పథకాలు రద్దు చేశాడని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించి దళిత కాలనీలో అభివృద్ధి లేకుండా చేశాడని మండిపడ్డారు. అవినీతి, అరాచక ప్రభుత్వానికి నూకలు చెల్లాయన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే బీజేపీతో పొత్తుపెట్టుకున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం వస్తే క్రైస్తవులను ఇబ్బందులు పెడతారని వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని అన్నారు. క్రైస్తవ సోదరులను కాపాడుకుంటామని తెలిపారు. 2014లో బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా క్రైస్తవులకు ఎటువంటి సమస్య రానివ్వలేదని గుర్తు చేశారు. క్రిస్మస్ కానుకలు, పాస్టర్లకు గౌరవ వేతనం, చర్చిల అభివృద్ధికి నిధులు ఇచ్చామని చెప్పారు. టిడిపికి కులం, మతం, ప్రాంతీయ భేదాలు లేవని అన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్న జగన్ తప్పుడు ప్రచారాన్ని దళిత సోదరులు నమ్మొద్దని అన్నారు. సమాజ నిర్మాణానికి చేయూతనిచ్చే శ్రామికుల హక్కులను కాపాడటంలో టిడిపి ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. 2024 మ్యానిఫెస్టోలో కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు చెప్పారు. వైసిపి ప్రభుత్వంలా ఒక చేత్తో సాయం చేసి మరో చేత్తో పదింతలు జరిమానాలతో తిరిగి లాగేసుకునే మాయలు టిడిపి చేయదని అనినారు. రవాణా కార్మికుల కోసం డ్రైవర్ సాధికార సంస్థ ఏర్పాటు చేసి ప్రమాద బీమా, ఆరోగ్య భీమా, విద్యా రుణాలు వంటి సంక్షేమం అమలు చేస్తామన్నారు. బ్యాడ్జ్ కలిగిన ప్రతి ఆటో, ట్యాక్సీ డ్రైవర్‌కు, హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి లారీ, టిప్పర్ డ్రైవర్‌కు ఏటా రూ.15వేల ఆర్థిక సాయం అందజేస్తామని అన్నారు. జీవో 21 రద్దు చేసి జరిమానాల భారం తగ్గిస్తామని హామీ ఇచ్చారు. వాహనాలపై వైసిపి ప్రభుత్వం పెంచిన గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గించడానికి కృషి చేస్తామని అన్నారు. టిడిపి ప్రభుత్వంలో అమలుచేసిన చంద్రన్న బీమా పథకాన్ని పునరుద్ధరించి అసంఘటిత కార్మికులందరికీ వర్తింపజేస్తామన్నారు. సహజ మరణానికి రూ.5లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామని అన్నారు. భవన నిర్మాణ బోర్డును పునరుద్ధరిస్తామని అన్నారు. ముఠా కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. టీడీపీ హయాంలో కాపు కార్పొరేషన్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ఇతర అగ్రవర్ణాల కంటే వెనుకబడి ఉన్న కాపులను ఆదుకునే ప్రయత్నంలో చంద్రబాబు ఎంతో ముందు చూపుతో జనరల్ కేటగిరీ పేదల కోటాలో 5శాతం రిజర్వేషన్లు కాపులకు కేటాయించారని తెలిపారు. 2019లో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చీ రాగానే ఆ రిజర్వేషన్లను తొలగించారని చెప్పారు. గత ఐదేళ్లలో విద్యా, ప్రభుత్వ ఉద్యోగాల్లో కాపులకు తీరని అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. జగన్‌రెడ్డి చెబుతున్న సచివాలయ ఉద్యోగాల్లోనే 5శాతం రిజర్వేషన్ అమలైతే 13వేల ఉద్యోగాలు కాపు యువతకు వచ్చేవని అన్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో కాపులకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని చెప్పారు.

ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

టిడిపి కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

స్థానిక దళిత కాలనీలో టిడిపి బాపట్ల ఎంపి అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్, టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా టిడిపి నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే జగన్‌రెడ్డిని ఓడించడమే ఏకైక మార్గమని పేర్కొన్నారు. ఎస్‌సి కార్పొరేషన్ నిధులన్ని దారి మల్లించిన గడిచిన ఐదేళ్లు ఎస్‌సిలకు చేసిందేమి లేదని అన్నారు. జగన్‌రెడ్డిని ఓడిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావూరి రమేష్, సురేష్, టిడిపి మాజీ మండల కార్యదర్శి తెలగతోటి రాధాకృష్ణమూర్తి, రేణింగవరం మాజీ సర్పంచ్ అమర్తపూడి ఏసేబు(చిన్న), టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరినవారితో గొట్టిపాటి రవికుమార్

గొట్టిపాటి సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - సంతమాగులూరు, పంగులూరు

మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన 30కుటుంబాలు వైసిపిని వీడి దుద్దేల గాలెయ్య సారథ్యంలో గేర రాఘవులు, అల్లడి చినఏసోబు, నాగేంద్ర బాబు, గిరి ప్రసాద్, శాంసన్, లూథర్, పగిడి ఏసు, ఆనందరావు, నల్లూరి ఆనంద్, మిట్ట సతీష్, చిన్నారావు, అజయ్, మాణిక్యాలరావు, అల్లడి శ్రీను, పగిడి రాయుడు, ఆదాం, గంట నాగరాజు, నక్కా శేషయ్య, అల్లడి నాగేశ్వరరావు, చిన బాబు, మల్లెల యేహెూషువ తదితరులు ముప్పవరంలోని టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువా కప్పి గొట్టిపాటి రవికుమార్ టిడిపిలోకి ఆహ్వానించారు.

టిడిపిలో చేరిన వారిత కందుల నారాయణరెడ్డి

టిడిపిలో చేరిన విద్యా కమిటీ చైర్మన్

ప్రజాశక్తి - పొదిలి

మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రెడ్డిబోయిన శ్రీనివాసరావు యాదవ్ మార్కాపురం టిడిపి కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వైసిపి మండల అధ్యక్షులు దుగ్గంపూడి శ్రీనివాసరెడ్డి అలియాస్ హనీమూన్ శ్రీను స్వగ్రామమైన మల్లవరం గ్రామానికి చెందిన విద్యా కమిటీ చైర్మన్ రెడ్డిబోయిన శ్రీనివాసరావు యాదవ్‌తో పాటు యరముడి చిన్న సుబ్బారావు, యరముడి సుబ్బయ్య అనుచరులు శనివారం కందుల నివాసంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో ఆవులు యలమంద, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, యర్రముడి వెంకట్రావు పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా కృష్ణారావు

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని అడుసుమల్లికి చెందిన కారుమంచి వెంకట కృష్ణారావును టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా అదిష్టానం నియమించింది. టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు అచ్చమనాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులను ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఆయనకు శనివారం అందజేశారు. రాష్ట్ర కార్యదర్శిగా ఆయన నియామకం పట్ల అడుసుమల్లి గ్రామస్తులు, టిడిపి నాయకులు, అభిమానులు కృష్ణారావును అభినందించారు.

నియామక పత్రం అందుకుంటున్న కృష్ణారావు

అవకాశమిస్తే బాపట్ల చరిత్రను తిరగరాస్తా

ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి అంజిబాబు

ప్రజాశక్తి - బాపట్ల

ఒక అవకాశం ఇవ్వండి బాపట్ల చరిత్ర తిరగరాస్తానని కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి గంటా అంజిబాబు అన్నారు. పట్టణంలోని 1వ వార్డు బేతనీ కాలనీలో ఆయన ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని వెనుక బాటు తనానికి గురిచేస్తున్న వైసిపి, టిడిపి లను నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రె స్‌కి ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. బిజెపితో కుమ్మక్కైన టిడిపి, వైసిపి, జనసేన పార్టీల మోసపూరిత మాటలు నమ్మొద్దని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడిగా ప్రజల సాధక బాధలు తెలిసిన వ్యక్తిగా ప్రజలకు సేవకునిగా పని చేస్తానని అన్నారు. బెతనీ కాలనీతోపాటు 2, 3, 4వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం కొనసాగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజు, దండు రేణుక, బక్కా రోశయ్య పాల్గొన్నారు.

వేమూరు : కాంగ్రెస్ అభ్యర్థి బూరగ సుబ్బారావు కొల్లూరు మండలం చిలుమూరు, ఈపూరు గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలను వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఇన్‌ఛార్జి తాడికొండ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ భట్టిప్రోలు అధ్యక్షులు నిజాంపట్నం ఏడుకొండలు, సిపిఎం నాయకులు టి కృష్ణమోహన్, మురుగుడు సత్యనారాయణ, బి సుబ్బారావు, జి నాగరాజు, సిపిఐ నాయకులు బాలాజీ, శ్రీనివాసరావు ఉన్నారు.

ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి సుబ్బారావు

సేవ చేసుకునే భాగ్యం కల్పించండి

వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబు

ప్రజాశక్తి - మార్కాపురం

వచ్చే ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసుకుంటానని వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు పేర్కొన్నారు. మండలంలోని బొందలపాడు గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనతోపాటు ఎపిఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి వెన్న హనుమారెడ్డి, తర్లపాడు జడ్పిటిసి వెన్న ఇందిరా, వైసిపి మహిళా విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి కంది ప్రమీలరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాల్లో ఆస్తులు సంపాదించుకోవడానికి రాలేదని అన్నారు. నిజంగా ప్రజాసేవకే అంకితమైనట్లు తెలిపారు. 15ఏళ్ల రాజకీయ జీవితంలో రెండు సార్లు ఎంఎల్ఎగా గిద్దలూరులో పనిచేసినట్లు చెప్పారు. మార్కాపురం ప్రాంతంలోనూ సేవ చేయాలనే తపనతో మార్కాపురం అభ్యర్థిగా పోటీలో నిలిచానని అన్నారు. తాను రాజకీయాల్లోకి రాక ముందు నుంచే ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన సంగతి అందరికీ తెలిసిందేనని అన్నారు. తాను పెట్టే వాడినే కానీ, కొట్టేవాడిని మాత్రం కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో తనతో పాటు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు.

ఎన్నికల ప్రచారంలో అన్నా రాంబాబు

సంక్షేమం కోసం మరోసారి జగన్‌ను గెలిపిద్దాం

ప్రజాశక్తి - కొనకనమిట్ల

సంక్షేమ పథకాలు అమలు కావాలంటే రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని, అందుకోసం మార్కాపురం ఎంఎల్ఎగా అన్నా రాంబాబును, ఒంగోలు ఎంపిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని వైసిపి మహిళా నాయకులు కోరారు. కొనకనమిట్ల ఎస్సీ కాలనీలో శనివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. పేదలకు ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందజేసినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరింత సంక్షేమం కోసం మరోసారి వైసిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మ, వరికూటి శిరీష, మోర అరుణ, గుంటూరు అనురాధ, మొరా సుబ్బమ్మ, దోర్నాల మౌనిక, సానికొమ్ము బాజీలక్ష్మి, మోరా రాజ్యలక్ష్మి, ఉడుముల రవణమ్మ, కట్ల లక్ష్మి, పోతిరెడ్డి లక్ష్మి, మెట్టు అల్లూరిరెడ్డి, పగడాల తిరుపతిరెడ్డి, జెడ్పిటిసి ఏడుకొండలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం చేస్తున్న మహిళలు

సార్వత్రిక సమరం

టిడిపిలో చేరిన వారితో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి నియోజక వర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు టిడిపిలో చేరారు. కనిగిరి పట్టణంలోని దేవాంగ నగర్‌లో27 కుటుంబాల వారు, మంగలిమాన్యంలో 21, పామూరు మండలం మోపాడులో 8, వెలిగండ్లలో 10, సిఎస్‌పురం మండలం వెంగనగుంటలో 21 కుటుంబాల వారు టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ఎన్నికల సంగ్రామానికి ఇక తొమ్మిది రోజులే గడువు మిగిలి ఉందని ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి టిడిపి అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి, నాయకులు షేక్ ఫిరోజ్, ముచ్చుమారి చెంచిరెడ్డి, బుల్ల బాల బాబు పాల్గొన్నారు.

టిడిపితోనే యువతకు మంచి భవిష్యతు ఉంటుందని టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. 10వ వార్డు పాతూరుకు చెందిన తెలుగు యువత నాయకుడు నాగ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ వాలంటీర్ మల్లాల సాయి కుమార్ గౌడ్ టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ టిడిపితోనే బీసీల అభివృద్ధి సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, నాయకులు ఫిరోజ్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు ఎన్‌జిఒ కాలనీ, శివనగర్ కాలనీలో రెండో వార్డు ఇన్‌ఛార్జి తమ్మినేని వెంకటరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు కనిగిరి మనోహరరావు, సుబ్బారావు, ఈదర రవికుమార్, చింతలపూడి వాసుదేవరావు, రాచర్ల వెంకటనారాయణ, దినంకొండ కాశయ్య, నారాయణ, రమేష్ , అక్కమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర భవిష్యత్తు

ఒంగోలు ఎంపీ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-కొండపి

రాష్ట్ర భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుదాకర్‌రెడ్డి తెలిపారు. కొండపిలో శనివారం బారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొండపి నుంచి చోడవరం వరకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెరిదేపి గ్రామంలో సిపిఎం నాయకులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. కొండపిలోని ఆర్‌టిసి బస్టాండ్ కూడలి ఈదా సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. దేశాన్ని అన్ని విధాల అధోగతి పాలు చేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలన్నారు. తాము అధికారంలోకి వస్తే వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి బయటకు తెస్తామని, రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, అవినీతిని అరికడతామని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ చెప్పిన మాటలన్నీ నీటి మూటలు అయ్యాయని విమర్శించారు. గడిచిన పదేళ్ల కాలంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూలిపోయిందన్నారు. రైతుల ఆదాయాలు రెట్టింపు కాకపోగా రైతుల ఆత్మహత్యలు రెట్టింపు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని వైసిసి, ప్రతిపక్ష పార్టీలు అయిన టిడిపి, జనసేన పార్టీలు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ బిజెపికి భజన చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పసుమర్తి సుధాకర్‌రావు మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేవని తెలిపారు. కొన్ని ప్రాంతాలలో తాగునీటి సమస్యలు ఉన్నట్లు తెలిపారు. సంగేమేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే కొన్ని వేల ఎకరాలు భూములు సస్యశ్యామలం అవుతాయని తెలిపారు. అయినప్పటికీ ప్రాజెక్టును పూర్తి చేసే వారు కనపడడం లేదన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి సంగమేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతిధి మన్నం ప్రసన్నరాజు, కొండపి కోఆర్డినేషన్ నాయకుడు బొడ్డు సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చుండూరి నరసింహరావు, సిపిఐ నియోజకవర్గ నాయకుడు వీరారెడ్డి, సిపిఎం నాయకులు కెజి.మస్తాన్, సిపిఎం టంగుటూరు మండల నాయకుడు మోజెస్, సిపిఐ మండల నాయకులు లక్ష్మి, కొమ్ము రమేష్ , సిపిఎం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న సుధాకర్‌రెడ్డి, సుధాకర్‌రావు

శింగరాయకొండ : కొండపి నియోజక పరిధిలోని టంగుటూరు జరుగుమల్లి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ రోడ్ షో ద్వారా ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ కొండపి నియోజక వర్గ అభ్యర్థి పసుమర్తి సుధాకర్ రావు ఈ రోడ్‌షోలో పాల్గొన్నారు. టంగుటూరు నుంచి జరుగుమల్లి కామేపల్లి మీదుగా కొండేపి, కొండపి నుంచి టంగుటూరు వరకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రాష్ట్రంలో అభివద్ధి జరిగిందన్నారు. టిడిపి, వైసిపి పాలనలో ఏం అభివృద్ధి జరిగిందో చెప్పాలన్నారు. దేశంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే రాష్టానికి ప్రత్యేక హోదాపైనే తొలి సంతకం పెడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వేసుపోగు మోజెస్, సిపిఐ నాయకుడు కె.వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి : బూచేపల్లి

ప్రజాశక్తి-ముండ్లమూరు

పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వైసిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పులిపాడు, పులిపాడు తాండ, ఉల్లగల్లు గ్రామాల్లో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి నందినితో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తనను ఆదరిస్తే దర్శి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా పెన్షన్లు అందిస్తుంటే ప్రతిపక్ష నాయకులు అడ్డుకున్నట్లు తెలిపారు. పింఛను నగదు లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో వేస్తే తెచ్చుకొనేందుకు వృద్ధులు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఆ నెపాన్ని వైసిపి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ వ్యవస్థ కొనసాగాలంటే జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. సచివాలయ వ్యవస్థతో ప్రజల ఇంటివద్దకే ప్రభుత్వ పథకాలు అందుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లక్ష్మిరెడ్డి, మాజీ సర్పంచులు అప్పిరెడ్డి, రామానాయక్, వైసిపి సుబ్బారెడ్డి, రమణారెడ్డి, బిక్షల్‌రెడ్డి నారాయణరెడ్డి, ఆయా గ్రామాల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

పేదల సంక్షేమమే ధ్యేయం : మేరుగ

పజాశక్తి-నాగులుప్పలపాడు

పేదల సంక్షేమమే ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని వైసిపి సంతనూతల పాడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. మండల పరిధిలోని మట్టిగుంట, ఈద ఎమూడి, మద్దిరాల ముప్పాళ్ళ ,ఓమ్మెవరం, కండ్లగుంట గ్రామాల్లో వనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు ఆగకుండా కొనసాగాలంటే వైసిపికి గెలిపించి జగన్మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు లేకుంటే సంక్షేమ పథకాలు నిలిచి పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎం.ముప్పాళ్ళలో మాజీ సర్పంచి పులిపాటి శీమాన్ , మహేష్ , త్యాగరాజు, బత్తుల ఆశ్వీరాదం తదితరులు జెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, వైసిపి సీనియర్ నాయకుడు కూనం పూర్ణచంద్రరావు , వైసిపి మండల అధ్యక్షుడు పోలవరపు శ్రీమన్నారాయణ , జడ్‌పిటిసి యాదల రత్నభారతి అశోక్ , జెసిఎస్ మండల కన్వీనర్ కె. సుధాకర్ రావు , పోలినేని కోటయ్య , పక్కెల వజ్రంబాబు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి నాగార్జున

ఆదరించండి.. అండగా ఉంటా

వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

తనను ఆదరిస్తే అండగా ఉంటానని వైసిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. పాలకుర్తి శ్రీనివాసరావు నివాసంలో ఎరుకుల ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ దళిత, గిరిజనుల కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. తనను ఆదరిస్తే కొండపి నియోజక వర్గాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఎరుకుల కులస్తులకు అండగా ఉంటానని తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాలకుర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంత్రి ఆదిమూలపు సురేష్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, షేక్‌పటేల్, షేక్ అబ్దుల్లా, కట్టా రమేష్, పోలేరమ్మ, దాసు శ్రీను, యోగయ్య పాల్గొన్నారు.

మంత్రి సురేష్‌ను సన్మానిస్తున్న నాయకులు

ప్రచారం నిర్వహిస్తున్న మాగుంట కుటుంబ సభ్యులు

మాగుంట కుటుంబ సభ్యుల ప్రచారం

ప్రజాశక్తి-కొండపి

టిడిపి కూటమితోనే మహిళల అభివృద్ధి సాధ్యమని ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తనయుడు రాఘవరెడ్డి సతీమణి చందనారెడ్డి, వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మాగుంట కుటుంబ సభ్యులు కొండపిలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, టిడిపి కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామిని గెలింపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకురాలు రావిపాటి సీతమ్మ, రాఘవరెడ్డి కుమార్తె నైనికా రెడ్డి, మేనకోడలు ప్రణతిరెడ్డి, జాహ్నవి, కొండపి మండల నాయకులు బి.సోమయ్య, ఎన్.సుబ్బరామయ్య, తెలుగు యువత మండల అధ్యక్షుడు కాలేషా, ఈదర్ కిరణ్ పాల్గొన్నారు.

పోలీసు కవాతు

ప్రజాశక్తి-సిఎస్‌పురం

సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని పామూరు సిఐ రామ్‌నాయక్ తెలిపారు. మండల పరిధిలోని పెద్దగోగులపల్లిలో సిఎపిఎఫ్ బలగాలు,పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు.అనంతరం ఓటు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రేమ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తపట్నం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బిఎస్ఎఫ్ జవాన్లు, పోలీసు సిబ్బంది కొత్తపట్నంలో శనివారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి. సాంబశివరావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. శాంత్రి భద్రలు కాపాడేందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ ఫోర్స్ జవాన్లు, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

పొగాకు బేళ్ల అమ్మకం

కొండపి : కొండపిలోని వేలం కేంద్రానికి అయ్యపు రాజుపాలెం, నరసరాజుపాలెం, పెదకండ్లగుంట గ్రామాలకు చెందిన రైతులు 1,011 బేళ్లను శనివారం అమ్మకానికి తెచ్చారు. అందులో 895 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 116 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ. రూ.298, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ.250.42 పైసలు పలికినట్లు పలికింది,

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-దర్శి

దర్శి నియోజకవర్గం పరిధిలోని పోలింగ్ అధికారులు మరియు అసిస్టెంట్ పోలింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనేందుకు పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావు తెలిపారు. నియోజక వర్గంలో 266 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని వైసిపి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శనివారం సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

1789 పోస్టల్ బ్యాలెట్లు

కొండపి : కొండపి నియోజక వర్గంలో 1,789 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకోనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.కుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పిఒలు, ఎపిఒలు కలిపి 316 మందికి శనివారం పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈనెల 5 నుంచి 7 వరకూ 1027 మంది ఎపిఎస్ఒలు, అదనపు పోలింగ్ సిబ్బంది 145 మంది, ఆర్‌టిసి సిబ్బంది 145 మంది బ్యాలెట్ ఓటు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఈనెల 7న 150 మందికి హోం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. పిఒలు, ఎపిఒలు 316 మందికి, 14 మంది పోలీసు సిబ్బంది కలిపి మొత్తం 330 మంది శనివారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు.

ఆదిమూలపు సురేష్‌కు సంపూర్ణ మద్దతు

ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటయ్య మాదిగ

మాట్లాడుతున్న రావినూతల కోటయ్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

బిజెపిని, దాన్నితో పొత్తు పెట్టుకున్న పార్టీలను ఓడించడమే తమ లక్ష్యమని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటయ్య మాదిగ తెలిపారు. శింగరాయకొండలోని వైసిపి కార్యాలయంలో ఎంఆర్‌పిఎస్ కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రేణమాల మాధవ మాదిగ ఆధ్వర్యంలో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రావినూతల కోటయ్య మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు బిజెపితో పొత్తు పెట్టుకున్న పార్టీలను ఓడించేందుకు వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు ఎంఆర్‌పిఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఆదిమూలపు సురేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాదిగలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి అనేక ఇబ్బందులు ఉన్నట్లు తెలిపారు. బిజెపి కూటమి అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. కొండపి నియోజకవర్గంలో బిజెపి కూటమికి అండగా ఉన్న పార్టీలను ఓడించేందుకు అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ శింగరాయకొండ మండల అధ్యక్షుడు రావినూతల వెంకటేష్ మాదిగ, కో కన్వీనర్ సూరపోగు మోజేష ,ముట్లూరి మోజేష్ ,మనోహర్, వినోద్, మరియదాస్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే ఆర్థికాభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

ప్రజాశక్తి-సిఎస్.పురం

సంక్షేమ పథకాలతోనే గ్రామీణ ప్రాంతాల్లోని పేదల ఆర్థికాభివృద్ధి సాధ్యమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకులు కదిరి బాబూరావు తెలిపారు. వైసిపి కనిగిరి నియోజక ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి మద్దతుగా మండల పరిధిలోని అంబవరం, అంబవరం కొత్తపల్లి గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ గ్రామాల్లో గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రతి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ కేంద్రా భవనాలు నిర్మించి ఇంటి వద్దకు పాలన అందించిన ఘనత సిఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గ్రామాల్లో సంక్షేమం, అభివద్ధి జరగాలంటే తిరిగి జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, జడ్‌పిటిసి మేకల శ్రీనివాస్, వైసిపి మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య, వైస్ ఎంపిపి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి కమ్మనేతి సుబ్బమ్మ, ముత్యాల నారాయణరెడ్డి, షేక్ బుజ్జి, పి.మల్లికార్జునరెడ్డి, డి.జయరెడ్డి, భూమిరెడ్డి వెంకటరెడ్డి, బొట్లా చిరంజీవి, అద్దంకి రమణయ్య, సిద్దు వెంకటరెడ్డి, మితికాల గురవయ్య, కత్తులపల్లి రమణారెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముడిమాల నారాయణరెడ్డి, బత్తుల శ్రీను, నల్లి నరసింహులు, బసివి శేఖర్, షేక్ గౌస్, పి.సుబ్బరామయ్య, ఫక్రుద్దీన్, పులి మాల్యాద్రి, బి.రమణయ్య, టి.అశోక్, చోడా సుధాకర్‌రెడ్డి, ఇండ్లా బాలయ్య, వాసు, జి.రమేష్, ఎం.శ్రీను, వెంకటాద్రి పాల్గొన్నారు.

ఇవిఎంలను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్

ఇవిఎంల పరిశీలన

ప్రజాశక్తి-శింగరాయకొండ

టంగుటూరు మండల పరిధిలోనున్న రైస్ ఇంజినీరింగ్ కళాశాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్ కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొండపి నియోజక వర్గానికి సంబంధించిన కొండపి నియోజక వర్గానికి సంబంధిని ఇవిఎంల కండిషన్ పరిశీలించారు. బ్యాలెట్ పేపర్ల లోడింగ్, అవసరమైనచోట సీల్స్ వేస్తున్న విధానం పరిశీలన. ఎలాంటి లోపాలు లేకుండా విధులు నిర్వహిం చాలని సిబ్బందిని ఆదేశించారు. కొండపినియోజక వర్గానికి సంబంధించి న 283 ఇవిఎంలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీ లించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడారు. స్వార్రత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకు వినియోగించే ఇవిఎంల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుక ముందు గానే వాటిని పరిశీలించు కోవాలన్నారు. కొండపి నియోజక వర్గ ఆర్ఒ కుమార్‌తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇవిఎంలకు సంబంధించి ఎలాంటి ఇబ్బం దులు లేకుండా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం : బూచేపల్లి

మాట్లాడుతున్న బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-కురిచేడు

ఆర్య వైశ్య కుటుంబాలకు బూచేపల్లి కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి నందిని తెలిపారు. కురిచేడులోని వాణి కల్యాణ మండపంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ పరిధిలోని ఆర్యవైశ్యులకు ఏ ఆపద వచ్చినా బూచేపల్లి కుటుంబం వారికి అండగా నిలిచి ఆదుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లోనూ ఆర్యవైశ్యులకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడానికి తాము సిద్ధంగా ఉంటామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో తన కుమారుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు అయ్యప్పశెట్టి, పెండ్యాల ప్రసాద్, పెండ్యాల గురునాథం, సూర వెంకట సుబ్బయ్య గుప్తా, జడ్‌పిటిసి నుసుం వెంకట నాగిరెడ్డి, కురిచేడు సర్పంచి కేశనపల్లి కృష్ణయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దద్దాలకు మద్దతుగా ప్రచారం

ప్రచారం నిర్వహించిన దద్దాల మంజు భార్గవి

ప్రజాశక్తి- కనిగిరి

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి ప్రజలందరూ అండగా నిలిచి వైసిపిని గెలిపించాలని వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి కోరారు. కనిగిరి పట్టణంలోని పలు వార్డులలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా మంజు భార్గవి మాట్లాడుతూ పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను నేరుగా అందించి సువర్ణ పరిపాలన అందించిన జగనన్నకు తిరిగి పట్టం కట్టాల్సిన అవసరం ఉందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, వైసిపి ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దీప, ఎఎంసి మాజీ చైర్మన్ సరితా రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రంలో వసతులు కల్పించాలి

పోలింగ్ కేంద్రంలో పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-కొండపి

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ఆయా నియోజకవర్గాల ఎన్నికల అధికారులపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని దినేష్ కుమార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ సరళిని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి కుమార్, ఎఆర్ఒ బి.కిరణ్‌కుమార్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

వైసిపికి ఓటేస్తేనే సంక్షేమ పథకాలు: బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రానున్న ఎన్నికల్లో వైసిపికి ఓటేస్తేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ఒంగోలు ఎమ్మెల్యే, వైసిపి ఒంగోలు నియోజకవర్గ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన ఒంగోలు మండలంలోని మండువవారిపాలెం, పాతపాడు గ్రామాలలో పర్యటించారు. ఇంటింటికి తిరిగి గడిచిన ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లబ్ధిదారుల ఇళ్ల వద్దనే అందుకునే ఏర్పాటు చేశారని చెప్పారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరారు. బాలినేని వెంట పలువురు వైసిపి నాయకులు ఉన్నారు. ఆయా గ్రామాల్లో బాలినేని శ్రీనివాసరెడ్డి రోడ్ షో నిర్వహించగా ప్రజలు ఘన స్వాగతం పలికారు.

ప్రచారం చేస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

ముత్తుముల సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు మండలంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో వెల్లుపల్లె గ్రామ పంచాయతీ వైసిపి నాయకుడు, సచివాలయ కన్వీనర్ వీరంరెడ్డి హనుమంతరెడ్డి గ్రామంలోని 50 కుటుంబాలతో సహా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండవాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు మండలంలో అశోక్ రెడ్డికి భారీ మెజార్టీ తధ్యమని, ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వెల్లుపల్లి ఎంపిటీసీ సభ్యుడు గర్రె శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో ముత్తుముల

'కృష్ణ'లో ఆరోగ్య శ్రీ సేవలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలోని సుందరయ్య భవన్ రోడ్డు నందు గల కష్ణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో కంటి వైద్యానికి ఆరోగ్యశ్రీ అనుమతి ఉందని తద్వారా పేదలందరూ ఉచిత వైద్య సేవలు పొందవచ్చని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.కృష్ణారావు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఈహెచ్‌ఎస్ సౌకర్యం ఉందన్నారు. కంటి వైద్యానికి సంబంధించిన అన్ని వైద్య సేవలు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా పొందాలని కోరారు.

పర్చూరు ఉప విద్యాశాఖాధికారిగా మన్నం నిర్మల

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

తెనాలి ఉపవిద్యాశాఖాధికారిగా విధులు నిర్వహిస్తున్న మన్నం నిర్మల రూబెన్ ని పర్చూరు ఉపవిద్యాశాఖాధికారిగా నియమిస్తూ గుంటూరు జిల్లా ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి శనివారం ఉత్తర్వులు జారీచేశారు.మార్టూరు మండల పరిధిలోని వలపర్ల జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తున్న మన్నం నిర్మల గత కొద్దీ సంవత్సరాలుగా వలపర్ల జడ్పీ హై స్కూల్ విద్యార్థులు పదవతరగతి ఫలితాలలో మెరుగైన ఫలితాలు సాధించడంలో ఎంతో కృషి చేశారు. వలపర్ల లో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తూనే తెనాలి డిప్యూటీ ఈఓ గా అదనపు బాధ్యతలు నిర్వహించారు. శనివారం గుంటూరు జిల్లా ఆర్జేడీ తెనాలి నుండి పర్చూరు డిప్యూటీ ఈఓగా పూర్తి అదనపు బాధ్యతలు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

చెక్కు అందజేస్తున్న సర్దార్‌బాషా, మారెళ్ల సుబ్బారావు

పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఒంగోలు

సమాజంలో పేదరికాన్ని జయించాలంటే చదువనే ఆయుధమే పరిష్కారం అని ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. సూర్యశ్రీ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష ఆధ్వర్యంలో.. శనివారం క్విజ్ ఇంజనీరింగ్ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్న ఎరువు పరిమళ కాలేజీ ఫీజులు నిమిత్తం 35 వేల రూపాయలు ఆర్థిక సాయం ట్రస్ట్ కార్యాలయంలో అందించారు. ఈమె తండ్రి గుండె ఆపరేషన్ చేయించుకొని పనిచేయని స్థితిలో బాధపడుతున్నాడు. పరిమళ చదువుకు ఫీజు కట్టలేని స్థితిలో ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ సంప్రదించగా ప్రవాస భారతీయుడు సుమంత్ బొద్దులూరి ఆర్థిక సహకారంతో 35 వేల రూపాయలు అందించారు. ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ బా షా మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాకూడదని అందుకే ఈ అమ్మాయి చదువుకు అయ్యే ఖర్చుని తాము భరించి ఉన్నత చదువులు చదివేందుకు అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని తెలిపారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రామకృష్ణ

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు

పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలు కర్నూల్ రోడ్ లోని బ్రహ్మంగారి మఠం వద్ద చలివేంద్రాన్ని ట్రస్ట్ చైర్మన్ పేలప్రోలు రామకృష్ణ పరమహంస (బిర్లా) ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న కర్నూల్ రోడ్డు షాపు ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మారెళ్ళ సుబ్బారావు, కాశయ్య స్వామి, ఉచిత ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ హరిబాబు, గట్టినేని అయ్యన్న, బుజ్జి, కొమ్మి కృష్ణయ్య, సింగయ్య పాల్గొన్నారు.

దామచర్లకు మద్దతు

ప్రజాశక్తి-ఒంగోలు

రిటైర్డ్ ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ అలహరి బాలకృష్ణ శనివారం టిడిపి ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్దన్‌కు మద్దతు తెలిపారు. జ్ఞాపికను అందజేశారు.

దామచర్లను కలిసిన అలహరి

FORMAT C-1

(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **AUDIMULAPU SURESH**

Name of the Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESSPARTY**

Name of the Election : **LEGISLATIVE ASSEMBLY GENERAL ELECTION-2024**

Name of the Constituency :**110-KONDAPI (SC) ASSEMBLY CONSTITUENCY**

I, AUDIMULAPU SURESH,a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	FIR.No.and dated	Status of Case(S)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	NOT APPLICABLE	RC MA1 2017A 0021 DATED 22.09.2017 SPE: CBI: ACB, CHENNAI	PENDING INVESTIGATION	SEC 109, IPC SEC 13(2) R/W 13 (1)(E), PCA, 1998 & SUSPECTED OF POSSESSING ASSETS & PECUNIARY RESOURCES DISPROPORTIONATE TO KNOWN SOURCE OF INCOME AND ABETMENT OF THE SAME

(2) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of the Court	Description of offences (s) & punishment imposed	Maximum Punishment imposed
1.	SPL JUDICIAL MAGISTRATE OF I CLASS	RAIL ROKO CASE UNDER SECTION 145 (B), 146, 147 & 174(A) OF RAILWAYS ACT & FINE OF RS 4,500/- ON 07.01.2019	FINE OF RS 4,500/ (CLOSED)

SD/- AUDIMULAPU SURESH

110-KONDAPI (SC) ASSEMBLY CONSTITUENCY, ANDHRAPRADESH

FORMAT C-1

(FOR CANDIDATE TO PUBLISH IN NEWS PAPERS, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

Name and address of candidate : **JESU DASU SEELAM**

Name of Political Party: : **INDIAN NATIONAL CONGRESS**

(Independent candidates should write "Independent here)

Name of Election : **General Election-2024**

Name of Constituency : **15-Bapatla(SC)P/C**

I, Jesu Dasu Seelam (Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl.No.	Name of Court	Case.No and Status of Case	Section(S) of Acts Concerned and Brief description of offences(s)	Name of Court & date(s) of Order(s)	Description of offences(s)&Punishment imposed
1	NOT APPLICABLE	FIR NO:95/2024 Guntur Andhra Pradesh Tadepalli PS	151 crPC	NOT APPLICABLE	NOT APPLICABLE

Sd./- **JESU DASU SEELAM**

15-BAPATLA(SC)P/C ASSEMBLY CONSTUENCY, ANDHRA PRADESH.

జూన్‌లో దోపిడీ పాలనకు అంతం

- పరదాలు కట్టుకొని తిరిగిన ఏకైక సీఎం జగనే.. - ఎన్నికల ప్రచారంలో ఏలూరి

ప్రజాశక్తి -కారంచేడు

దేశ చరిత్రలో పరదాలు కట్టుకొని తిరిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని, ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మాయని మచ్చ అని తెలుగుదేశం కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. జూన్‌లో దోపిడీ పాలన అంతమవుతుందన్నారు. శనివారం ఎన్నికల శంఖారావంలో భాగంగా కారంచేడు మండలం కేశవరప్పాడు, కొడవలివారిపాలెం, స్వర్ణ పాలెం,స్వర్ణ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక అవకాశం ఇవ్వండని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి మన భూమిని, స్థలాలని మనకు కాకుండా చేసే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చాడని, దీని వల్ల ఎవరైనా మన భూమి రికార్డులు మార్చేయవచ్చున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ యాక్ట్‌ని రద్దు చేస్తామన్నారు. ఇవి రాష్ట్ర భవిష్యత్తు కోసం జరిగే ఎన్నికలన్నారు. వైసీపీకి ఓటు వేస్తే దళితులు అన్యాయం అయిపోతారని చెప్పారు. రాబోయే ఐదు సంవత్సరాలలో పేదల ఆదాయాన్ని రెట్టింపు చేసి పేదలను సంపన్నులను చేస్తామని తెలిపారు. శాసనసభ అభ్యర్థినైనా తనకు, పార్లమెంట్ అభ్యర్థి కష్ణప్రసాద్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గం కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఏలూరిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఏలూరికి హారతులిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

అడుగడుగునా నీరాజనం

ఎమ్మెల్యే ఏలూరికి కారంచేడు మండలంలో ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. మహిళలు హారతులు ఇస్తూ ఆశీర్వదించారు. అభివద్ధి ప్రదాత ఏలూరుకి దిష్టితీస్తూ... చల్లగా ఉండాలని అఖండ మెజారిటీతో గెలవాలని ఆకాంక్షించారు. వైసీపీ ప్రభుత్వం అరాచకాలను, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేసిన అభివద్ధిని తెలిపేలా రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తిరుమల శెట్టి శ్రీహరి, కొసరాజు సురేంద్ర, జన సైనికులు, తెదేపా కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాగుంట, దామచర్ల కుటుంబసభ్యుల ప్రచారం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు నియోజకవర్గ అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌లకు మద్దతుగా వారి కుటుంబసభ్యులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. శనివారం తొమ్మిదో డివిజన్ పరిధిలో మాగుంట శ్రీనివాసులరెడ్డి మరదలు సహనారెడ్డి, చెల్లెలు సుధా, సంధ్య, మరదళ్లు జ్యోత్స, కీర్తి, దామచర్ల జనార్ధన్ అక్క మాధవి, కుమార్తె అనీషా లక్ష్మి, మరదలు డాక్టర్ హిమ బిందు, ఆత్మకూరి బ్రహ్మయ్య, సాయిరామ్ డివిజన్ పరిధిలోని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌కు ఓటేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాగుంట, దామచర్ల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి ప్రజల్లో విశేష స్పందన వస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో కుటుంబసభ్యులు

ఆటోనగర్ అభివృద్ధికి కృషి

వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఆటో నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఒంగోలు నియోజకవర్గ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ అన్నారు. ఆటో నగర్ అసోషియేషన్ సభ్యులు శనివారం ఆటో నగర్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆటో నగర్ అన్నీ విధాల వెనుక బడి ఉందని, ఇక్కడ మౌళిక వసతుల సమస్య ఉందని తెలిపారు. తన గెలుపుకు పాటు పడితే గెలిచిన వెంటనే ఆటోనగర్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, యోగయ్య యాదవ్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను బలపరచండి

కాంగ్రెస్ పార్టీ బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి జెడి శీలం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

దేశ భవిష్యత్ కోసం ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి ఎన్.శివశ్రీ లక్ష్మిజ్యోతి, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి జెడి శీలం కోరారు. శనివారం ఇంకొల్లు మండలం, ఇడుపులపాడు గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అభ్యర్థులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పాలన అంతం కోసం, రాష్టంలో వైసిపి పాలనకు చరమగీతం పాడేందుకు ఓటర్లు సంసిద్ధం కావాలన్నారు. రాష్ట్ర రూపు రేఖలు మార్చేందుకు కాంగ్రెస్ పార్టీ తొమ్మిది గ్యారెంటీలు ఇస్తున్నట్లు చెప్పారు. రైతు రుణమాఫీ రూ.2 లక్షల వరకు. ప్రత్యేక హెూదా పది సంవత్సరాలు గ్యారెంటీ, ఉచిత విద్య, వద్ధులకు, వితంతులకు రూ.4000 పెన్షన్, వికలాంగులకు రూ.6000 పింఛన్, ఉపాధి హామీ కూలీకి రోజుకి కనీసం రూ.400 వేతనం హామీ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి ఎన్ శివశ్రీ లక్ష్మిజ్యోతి, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, రాయిని వినోద్, కాంగ్రెస్ పార్టీ ఇంకొల్లు అధ్యక్షులు బాషా, పిసిసి కో ఆర్డినేటర్ శ్రీపతి ప్రకాశం, ఎస్‌సి సెల్ అధ్యక్షులు దండె కృష్ణ, కాంగ్రెస్ నేతలు ప్రసాద్, పోతిన సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలలో వసతులు కల్పించాలి: కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలలో ఓటర్లకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎఎస్ దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పక్రియ జిల్లా వ్యాప్తంగా శనివారం నుంచి ప్రారంభమైంది. తొలిరోజు పిఓలకు, ఏపిఓలకు ఈ అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో ఒంగోలులోని డిఆర్‌ఆర్‌ఎం మున్సిపల్ హైస్కూల్‌లో ఓటింగ్ జరుగుతున్న తీరును శనివారం కలెక్టర్ పరిశీలించారు. ఉదయం నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ ఉంటున్నందున అవసరమైన వసతులు ఏర్పాటు చేసిన విధానాన్ని పరిశీలించారు.

ఊపందుకున్న ప్రచారం

పోలింగ్ గడువు సమీపిస్తున్న నేపథ్యంలో పోటీలో ఉన్న పార్టీల అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంది. ఓటర్లను నిత్యం కలుస్తున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా షర్మిలారెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు పలువురు నేతలు పోటీ పడ్డారు. కొన్ని నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీలు అయిన వైసిపి, టిడిపి అభ్యర్థులకు కాంగ్రెస్ అభ్యర్థులు గట్టి పోటీనిస్తున్న పరిస్థితి ఉంది.

వైసిపి అభ్యర్థుల గెలుపు కోసం ఆ పార్టీ అధినేత జగన్, టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం దేశం అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు. తమ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. పలు నియోజకవర్గాల్లో వైసిపి, టిడిపి అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొన్న క్రమంలో పార్టీల మధ్య వలసలు జోరుగా సాగుతున్నాయి. పార్టీలలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నేతలకు డిమాండ్ పెరిగింది. ఏ పార్టీలోని చిన్నపాటి నేతలయినా ఏమాత్రం అసంతృప్తితో ఉన్నా.. వారిని ఎదుటి పార్టీలోని వారు ఆకర్షిస్తున్నారు. వారు కోరిన హామీలు నెరవేరుస్తూ వారిని తమ శిబిరంలోకి రప్పించుకుంటున్నారు. అలా వచ్చిన వారు మళ్లీ కొద్దిరోజుల్లోనే మరో పార్టీలోకి మారడం విస్మయం కలిగిస్తోంది. గ్రామాలు, వార్డుల్లో ఉన్న చోటామోటా నేతలు తమ పరిధిలో ఓటర్లను చూయిస్తూ అభ్యర్థుల నుంచి లబ్ధి పొందడం సహజమైంది. ఎండల్లో పనులు లేక ఇంటి వద్దనే ఉంటున్న పలువురికి ఈ ఎన్నికలతో ఉపాధి లభిస్తోంది. పార్టీల అభ్యర్థులు నిర్వహిస్తున్న ర్యాలీల వల్ల వారు ఎంతో కొంత ఆదాయం పొందుతున్నారు.

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారులు ప్రకటించారు. బాపట్ల జిల్లాలో 6,29,794 మంది పురుష ఓటర్లు ఉండగా, 6,61,841 మంది మహిళ ఓటర్లు, 81 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. జిల్లాలో మొత్తంగా 12,91,716 మంది ఓటర్లు ఉన్నారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలతో కలుపుకొని మొత్తం 104 మంది అభ్యర్థులు జిల్లాలో ఎన్నికల బరిలో ఉన్నారు. జిల్లాలో 1,510 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 337 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక మైనవిగా గుర్తించారు. ఎన్నికల నిర్వహణ కోసం అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో డిస్పాచ్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ సెంటర్ లు ఏర్పాటు చేశారు. ఎన్నికలకు అవసరమైన సిబ్బంది నియామకం పూర్తి చేసి వారికి మొదటి దశ శిక్షణ ఇచ్చారు. నూతనంగా ప్రవేశపెట్టిన హెూమ్ ఓటింగ్ కోసం బాపట్ల జిల్లా నుంచి వికలాంగులు, 85 సంవత్సరాలు దాటిన వారి నుంచి 955 దరఖాస్తులు వచ్చాయి. విధుల్లో ఉండే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు వినియోగించుకోవడానికి ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బలగాలను మోహరిస్తున్నారు. కేంద్ర సాయుధ బలగాలతో పోలీస్ అధికారులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నారు. పాత నేరస్తులను, రౌడీలను, అల్లర్లు సష్టించడానికి అవకాశం ఉన్న మొత్తం 10,287 మందిని ఇప్పటి వరకు బాపట్ల జిల్లాలో బైండోవర్ చేశారు. జిల్లా పరిధిలో మొత్తం 18 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి మూడు షిఫ్ట్ లలో 24 గంటల పాటు నిరంతరాయంగా వాహన తనిఖీలు చేస్తున్నారు. ఓటర్ల కు స్లిప్పుల పంపిణీ జరుగుతుంది. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఐదు నుంచి ఎనిమిదో తేదీ వరకు నిర్వహిస్తున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో 68శాతం వీడియోగ్రఫీ ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు బాపట్ల జిల్లాలో రూ.4.87కోట్ల విలువ చేసే మద్యం, ఆభరణాలు, బహుమతులు, ప్రలోభ పెట్టే నగదు తదితరమైన వాటిని సీజ్ చేశారు.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా

వైసీపీ చేసిన అభివృద్ధి ఎక్కడ.?

టిడిపి కొండపి అభ్యర్థి స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివద్ధి కనిపిస్తుందని, ఐదు సంవత్సరాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివద్ధి ఎక్కడో చూపాలని తెలుగుదేశం పార్టీ కొండపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు శింగరాయకొండ మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పాత శింగరాయకొండ సోమరాజుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాత శింగరాయకొండలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలోనే అభివద్ధి చేయడం జరిగిందని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వచ్చిన ఐదు సంవత్సరాలలో ఏం అభివద్ధి చేశారో వైసీపీ నాయకులు చెప్పాలని సూచించారు. సోమరాజుపల్లి పంచాయతీ, పకీరుపాలెంలో ముస్లిములనుద్దేశించి మాట్లాడుతూ బిజెపితో కలిశామని కొంతమంది దుష్ప్రచారాలు చేస్తున్నారని, అలాంటివి నమ్మవద్దని అన్నారు. జిల్లాలో ఉర్దూ హాస్టల్ నిర్మాణానికి స్ఫూర్తిగా తెలుగుదేశం ప్రభుత్వం సహకరిస్తుందని వివరించారు. గతంలో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేశామని, అప్పుడు నుంచి ఆ రోడ్డులే కనిపిస్తున్నాయి తప్ప ఎక్కడా కాలువల నిర్మాణం చేపట్టలేదని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే కాలవలు నిర్మాణం చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ముస్లిములకు అండగా ఉంటామని ఆయన సూచించారు. కార్యక్రమంలో వేల్పుల సింగయ్య, చీమకుర్తి కష్ణ, కూనపరెడ్డి వెంకట సుబ్బారావు, మించల బ్రహ్మయ్య, గాలి హరిబాబు, నక్క బ్రహ్మేశ్వరరావు, పొనుగోటి కొండయ్య శీలం, చంటి వేల్పుల వెంకటరావు, షేక్ మున్న షేక్ ఎస్దాని పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే స్వామి

ఎన్నికల ప్రచారంలో అపశృతి

టపాసుల కారణంగా ఎమ్మెల్యే కంటికి స్వల్పగాయం

కొండేపి శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి శనివారం ఎన్నికల ప్రచారంలో అపశతి చోటుచేసుకుంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమరాజుపల్లి పంచాయతీలోని నర్రా వారిపాలెంకి వెళ్ళగా అక్కడ ఆయన కోసం ఆయన అభిమానులు టపాసులను పేల్చారు. ప్రచారంలో ఉన్న శాసనసభ్యులు డాక్టర్ స్వామి అక్కడికి వెళు తుండగా ఒక్కసారిగా అధికంగా పేలి ఆ రవ్వలు కంటిలో పడ్డాయి. ఐదు నిమిషాలకే కన్ను మొత్తం ఎర్రగా రావడంతో వెంటనే ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు వెళ్లారు. అక్కడ కంటి పరీక్ష చేసిన వైద్యులు విశ్రాంతి అవసరమని చెప్పడంతో శింగరాయకొండ మండలంలో జరగాల్సిన ఎన్నికల ప్రచారాన్ని వాయిదా వేసుకుని టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.